## అధ్యాయము 20

# దేవుని నియమములను ఉల్లంఘించినందుకు దండనలు

లేవీయకాండము 20లో పాపము మరియు శిక్ష అనేది అంశములుగా ఉన్నాయి. అధ్యాయములు 18 మరియు 19 ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన అనేకమైన నియమాలను చూపిస్తాయి. ఆ నియమాలను పాటించకపోడం దేవుని యెడల మరియు మానవుని యెడల పాపం చేసినట్లే - అనగా "నేరము."[1]

చాల దేశములలో, "పాపము" మరియు "నేరము" అను పదములు పర్యాయపదములు కాదు. క్రైస్తవులు అన్ని నేరములను పాపములుగా పరిగణిస్తారు, దేశము యొక్క లౌకిక శిక్షాస్మృతిని ఉల్లంఘించుట లేదు గనుక చాల పాపాలు నేరాలుగా పరిగణించబడవు. అయితే, ఇశ్రాయేలులో ఒక నియమమే ఉంది - దేవుని ధర్మశాస్త్రము - "లౌకిక" మరియు "ధార్మిక" విషయములను చర్చించేది. ఆ ధర్మశాస్త్రమును ఉల్లంఘించడం పాపం; అది నేరముగా కూడా పరిగణించబడేది.[2] అధ్యాయములు 18 మరియు 19లో, నేరస్థులు ఎటువంటి శిక్షకు పాత్రులనేది దేవుడు ఇశ్రాయేలీయులకు చెప్పలేదు. ఈ అధ్యాయములో శిక్షను గూర్చిన ప్రకటన వెల్లడిచేయబడింది, ఇది దేవుని నియమాలను ఉల్లంఘించినందుకుగల శిక్ష.

ఈ వాక్యభాగములో ఉన్నటువంటి నియమాలు "న్యాయదృష్టాంత" రూపములో ఉంది. "న్యాయదృష్టాంతము" (లేదా "casuistic law") అనేది కేసుకు సంబంధించిన పాపములతో చర్చిస్తుంది. అలాంటి నియమము "ఒకవేళ" లేదా ఒకవ్యక్తి ఒక కార్యమును "చేసినప్పుడు" అని చెప్తూ తప్పు కార్యమును గుర్తిస్తుంది మరియు ఆ కార్యమునకు సంబంధించిన పర్యవసానములను ఇస్తుంది: "ఒక వ్యక్తి ఒక విధముగా పాపము చేస్తే, అతనికి ఇలా జరగాలి." పాత నిబంధన పండితులు "వ్యభిచరించకూడదు" అను చెప్పు నియమమువలె ఒకరు ఏమి చేయాలో ఏమి చేయకూడదో అని చెప్పు "casuistic" నియమమును "apodictic" నియమముతో వ్యతిరేకిస్తుంది.

అధ్యాయము 20లోని పాపములు రెండు వర్గాలుగా చెప్పబడింది - మరణదండనకు పాత్రులు మరియు కొంచెం తక్కువ శిక్షపొందే పాపమువారు. మరణదండనకు అర్హమైన నేరముల శీర్షికలో, ఒకడు తన బిడ్డను మోలెకుకు అర్పించు పాపము ప్రత్యేక ప్రస్తావనగా ఉంది (ఇతర మరణదండన నేరములన్నిటిలో ఇది

ఘోరముగా యెంచబడినది గనుక). ఈ భాగము ముగింపు ఏదనగా ఆయన ఆజ్ఞలను పాటించుట వలన దేవుని ప్రజలు శిక్షను తప్పించుకొనాలనిన హెచ్చరికలు (20:22-26). దేవుని నియమాలను విధేయులగునట్లు ఇది మంచి కారణములను ఇస్తుంది.

## నరబలిని అర్పించు నేరమునకు శిక్ష (20:1-5)

**[1]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము [2]ఇశ్రాయేలీయులలోనేగాని ఇశ్రాయేలు ప్రజలలో నివసించు పరదేశులలోనేగాని యొకడు ఏమాత్రమును తన సంతానమును మోలెకుకు ఇచ్చినయెడల వానికి మరణ శిక్ష విధింపవలెను; మీ దేశప్రజలు రాళ్లతో వాని కొట్టవలెను. [3]ఆ మనుష్యుడు నా పరిశుద్ధస్థలమును అపవిత్రపరచి నా పరిశుద్ధనామమును అపవిత్రపరచుటకు తన సంతానమును మోలెకుకు ఇచ్చెను గనుక నేను వానికి విరోధినై ప్రజలలోనుండి వాని కొట్టివేతును. [4-5]మరియు ఆ మనుష్యుడు తన సంతానమును మోలెకుకు ఇచ్చుచుండగా మీ దేశ ప్రజలు వాని చంపక, చూచి చూడనట్లు తమ కన్నులు మూసికొనినయెడల నేను వానికిని వాని కుటుంబమునకును విరోధినై వానిని మోలెకుతో వ్యభిచరించుటకు వాని తరిమి వ్యభిచారముచేయు వారినందరిని ప్రజలలోనుండి కొట్టివేతును.**

మొదటి నేరము, 20:1-5లో చర్చించబడింది, అదేదనగా ఒకడు తన సంతానమును మోలెకుకు అర్పించు పాపము. అలాంటి కార్యములను చేయకూడదని ఇశ్రాయేలీయులకు ముందుగానే ఆజ్ఞాపించబడెను (18:21). ఈ నియమమును ఉల్లంఘించినవారికి ఏమి జరుగుతుందో వారు ఇప్పుడు నేర్చుకొంటారు.

**వచనము 1. యెహోవా** క్రింది చెప్పబడిన నియమములను ఇచ్చాడు అని మాటలతో వాక్యభాగం మొదలౌతుంది. దేవుడు పాపములను నిర్వచించాడు (ప్రత్యేకముగా అధ్యాయము 18లో); మరియు ఆ పాపములను గూర్చిన శిక్షను కూడా ఆయన చెప్పాడు.

**వచనములు 2, 3.** ఇక్కడ చెప్పబడిన నేరమేదనగా ఒకని **సంతానమును** [זֶרַע, *జేరా*, అక్షరార్థంగా "విత్తనం" (సంతానం)] **మోలెకుకు ఇచ్చుట.** ఇతర అనువాదములు కూడా ఉన్నాయి, "మోలెకు" అమ్మోరీయుల చేత ఆరాధించబడు ఒక దేవత పేరును సూచిస్తుంది (1 రాజులు 11:7).[3] ఒకని సంతానమును ఆయనకు అర్పించుట అనగా ఆ బిడ్డను నరబలిగా అర్పించుట.[4]

దోషుల బృందము **ఇశ్రాయేలీయులలోనేగాని ఇశ్రాయేలు ప్రజలలో నివసించు పరదేశులలోనేగాని కావచ్చు.** ఇశ్రాయేలీయుల మధ్య నివసించు ఇశ్రాయేలీయులు కానివారు ఇతర దేవతలను ఆరాధించుటకు దేవుని ప్రజలను ప్రభావితం చేయు విగ్రహారాధన ఆచారాలలో పాల్గొనకూడదు.

ఈ నేరమునకు ఫలము మరణ ముశిక్ష! ఈ కార్యమును జరిగించడం **దేశప్రజల** (עַם הָאָרֶץ, *అమ్ హారెట్స్*), బాధ్యత, ఈ మాటకు (దేశప్రజలు) సందర్భమును బట్టి వివిధ అర్థములు ఉంటాయి. బహుశా, ఈ వాక్యభాగములో, ఇది ఇశ్రాయేలీయులను

సూచిస్తుంది.[5] గ్రామస్తులు లేదా పట్టణస్థులు విగ్రహారాధికుడిని రాళ్లతో కొట్టవలెను.

ఈ పాపమునకు శిక్షలో దేవుని హస్తము ఉంటుంది ఆయన తానే స్వయంగా **తన సంతానమును మోలెకుకు ఇచ్చిన** వ్యక్తిని **కొట్టివేయును**. దేవుడు "కొట్టివేయడం" అంటే ఈ సందర్భంలో బహుశా ఇశ్రాయేలులో తన నామము శాశ్వతముగా ఉండుటకు అతనికి వారసులు లేకుండా చేస్తాడు అని అర్థం.

తన సంతానమును మోలెకుకు ఇచ్చిన ప్రతి వ్యక్తి యెడల దేవుడు కఠినముగా ప్రవర్తిస్తాడు. అలాంటి పాపము, లేదా నేరము, రెండు కూడా దేవుని **పరిశుద్ధస్థలమును** అపవిత్రపరచి మరియు ఆయన **పరిశుద్ధనామమును** అపవిత్రపరచును. అలాంటి పాపమునకు పర్యవసానము ఏదనగా దేవుని యొక్క పరిశుద్ధమైన వస్తువులు అపవిత్రమగును. దేవునిని మరియు ఆయన ప్రజలను అవమానపరచడమనేది మరణదండ అర్హమైన నేరము!

**వచనములు 4, 5.** ఈ నేరస్తుడను శిక్షించుటలో పాలుపొందిన ప్రజలు వారు చేయవలసిన కార్యమును చేయని యెడల ఏమి జరుగుతుంది? మనుష్యుడు తన సంతానమును మోలెకుకు ఇచ్చుచుండగా **దేశ ప్రజలు చూచి చూడనట్లు ఉంటె**,[6] . . . - **వానిని చంప**డానికి తిరస్కరిస్తే - అప్పుడు దేవుడు తానే కార్యమును జరిగించును. పాపియెడల [ఆయన] **ముఖమును త్రిప్పుకొనును** మరియు [ఆతనిని], అతని **కుటుంబమును కొట్టివేయుదును.** "కొట్టివేయడం" అనగా దేవునిచేత నిర్వహించబడిన మరణదండనను సూచిస్తుంది. అతని కుటుంబమును గూర్చి చెప్పడమనేది విగ్రహారాధికుని కుటుంబమును కొట్టివేయడం వలన వారసులెవరు ఇశ్రాయేలులో ఉండరు అనిన ఆలోచనను ఒత్తి చెప్తుంది. అదనముగా, **మోలెకును** ఆరాధించుట ద్వారా ఎవరైతే ఈ విషయములను అనుసరిస్తారో వారికి కూడా అలాగుననే చేస్తానని దేవుడు వాగ్దానం చేసాడు. ఇశ్రాయేలీయులు ఈ తప్పుచేసిన వ్యక్తులను శిక్షించకుండా ఉంటె. ఖచ్చితంగా దేవుడు చర్య తీసుకొని వారిని శిక్షించును.

## మరణదండనకు అర్హమైన నేరములు (20:6-16)

**6మరియు కర్ణపిశాచి గలవారితోను సోదెగాండ్రతోను వ్యభిచరించుటకు వారితట్టు తిరుగువాడెవడో నేను వానికి విరోధినై ప్రజలలోనుండి వాని కొట్టి వేతును. 7కావున మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొని పరిశుద్ధులై యుండుడి; నేను మీ దేవుడనైన యెహోవాను. 8మీరు నా కట్టడలను ఆచరించి వాటిని అనుసరింపవలెను, నేను మిమ్మును పరిశుద్ధపరచు యెహోవాను 9ఎవడు తన తండ్రినైనను తన తల్లినైనను దూషించునో వానికి మరణశిక్ష విధింపవలెను. వాడు తన తండ్రినో తల్లినో దూషించెను గనుక తన శిక్షకు తానే కారకుడు. 10పరుని భార్యతో వ్యభిచరించినవానికి, అనగా తన పొరుగు వాని భార్యతో వ్యభిచరించినవానికిని ఆ వ్యభిచారిణికిని మరణశిక్ష విధింపవలెను. 11తన తండ్రి భార్యతో శయనించిన వాడు తన తండ్రి మానాచ్ఛాదనమును తీసెను; వారిద్దరికిని మరణశిక్ష విధింపవలెను; తమ శిక్షకు తామే కారకులు. 12ఒకడు తన కోడలితో శయనించినయెడల వారిద్దరికిని మరణశిక్ష విధింపవలెను. వారు వారి వరసలు తప్పిరి; వారి ప్రాణాపరాధము వారిమీదనుండును.**

**[13]ఒకడు స్త్రీతో శయనించినట్లు పురుషునితో శయనించిన యెడల వారిద్దరు హేయక్రియనుచేసిరి గనుక వారికి మరణశిక్ష విధింపవలెను; తమ శిక్షకు తామే కారకులు. [14]ఒకడు స్త్రీని ఆమె తల్లిని పెండ్లిచేసికొనినయెడల అది దుష్కామప్రవర్తన. దుష్కామప్రవర్తన మీ మధ్య నుండ కుండ వానిని వారిని అగ్నితో కాల్చవలెను. [15]జంతుశయనము చేయువానికి మరణశిక్ష విధింపవలెను; ఆ జంతువును చంపవలెను. [16]స్త్రీ తన్ను జంతువు పొందునట్లు దాని సమీపించినయెడల ఆ స్త్రీకిని ఆ జంతువునకును మరణమే విధి; ఆమెను దానిని చంపవలెను; తమ శిక్షకు తామే కారకులు.**

విగ్రహారాధనయైన పాపము నుండి దేవుడు ఆయన దృష్టిని ఇతర పాపముల జాబితాపైపు అనగా మరణదండన అర్హమైన పాపముల వైపు మళ్ళించెను. పాపామునకు సరైన శిక్ష మరణమను అనేక సందర్భములను దేవుడు ప్రత్యేకముగా చూపించెను. "కర్ణపిశాచుల"వైపు మరియు "సోదెగాండ్ర"వైపు తిరగడమనే పాపమును దేవుడు స్వయంగా తానే శిక్షిస్తానని చెప్పాడు. ఈ పాపములన్నియు, మరియు అధ్యాయము 20లో చెప్పబడిన పాపములన్నియు, అధ్యాయములు 18 మరియు 19లో ఖండించబడ్డాయి.

**వచనములు 6-8.** *"కర్ణపిశాచుల"నుండి మరియు సోదెగాండ్రనుండి సహాయము కోరుట* (19:31; 20:27 చూడండి). 20:6-16లో శిక్షతో కూడిన మొదటి పాపము ఏదనగా సహాయము కొరకు **కర్ణపిశాచి గలవారి** నుండి మరియు **సోదెగాండ్ర** నుండి కోరకూడదు. **వ్యభిచరించుటకు చుట్టూ తిరిగువారు** (20:6) అని వివరించబడినది గనుక ఈ పాపము విగ్రహారాధనతో దగ్గర సంబంధం కలిగిన దానివలె నున్నది. విగ్రహారాధన చేయడమంటే దేవుని నిబంధనకు అపనమ్మకస్తునిగా ఉండడం; అందువలన మోలెకును అరాధించడమనగా "వ్యభిచారితో తిరుగుతున్నట్లే" (20:5), కర్ణపిశాచుల వైపు మరియు సోదెగాండ్రవైపు తిరుగువారు కూడా అంతే. దేవునిని "వివాహబంధము"ను కలిగినవాడు ఆయన ద్వారనే నడిపించబడాలి; వారి సహాయము కోసం ఇతరుల వైపు చూడడం వ్యభిచరించుటతో సమానము.

"కర్ణపిశాచిగలవారు" మరియు "సోదెగాండ్రు" చనిపోయిన వారి నుండి సందేశమును తెచ్చువారిగా పరిగణించబడ్డారు.[7] అలాంటి వారిమీద ఆధారపడడం ఇశ్రాయేలీయులకు నిషేధించబడిన కార్యం (19:31). ఈ సమయము వరకు, అలా చేయు వారిని శిక్షించుమని దేవుడు చెప్పలేదు. బదులుగా, తప్పు చేయువారిని స్వయంగా తానే శిక్షిస్తానని చెప్పాడు; ఆయన వారికి **విరోధియై ప్రజలలో నుండి వానిని కొట్టివేయును** (20:6). మరణదండనను దేవుడు తానే విధించును అని ఇది సూచిస్తుంది. అయితే, ఈ అధ్యాయము చివర్లో, "కర్ణపిశాచిగలవారిని" మరియు "సోదెగాండ్రుని" "రాళ్లతో కొట్టి చంపాలని" దేవుడు ఆజ్ఞాపించెను (20:27).

ఇశ్రాయేలీయులు సహాయము కొరకు కర్ణపిశాచిగలవారిని ఎందుకు సంప్రదించకూడదో తరువాత రెండు వచనములలో (20:7, 8) చెప్పబడింది. (1) వారు తమ్ముతాము **పరిశుద్ధపరచుకోవలెను.** (2) వారు **పరిశుద్ధులై యుండాలి.** (3) వారి **దేవుడైన యెహోవా.** (4) ఆయన **కట్టడలను ఆచరించి వాటిని అనుసరించాలని**

దేవుడు వారికి ఆజ్ఞాపించాడు (11:44, 45; 18:2-5, 24-30; 20:22-26; నిర్గమ. 19:4-6; ద్వితీ. 7:6-11 చూడండి).

**వచనము 9.** *తండ్రినైనను లేదా తల్లినైనను దూషించుట* (19:3 చూడండి). ఒకని తల్లి తండ్రిని "గౌరవించుట" అనేది అధ్యాయము 19లో కనుగొనబడిన మొదటి ప్రత్యేకమైన ఆజ్ఞ. ఇది పది ఆజ్ఞలలోని ఐదవ ఆజ్ఞలో పునరావృతం చేయబడింది. దీని ప్రాముఖ్యత ఇక్కడ చెప్పబడింది అదేదనగా **ఎవడైనను తన తండ్రినైనను తన తల్లినైనను దూషించునో వానికి మరణశిక్ష** అని దేవుడు చెప్పాడు! చాల "చిన్నగా" కనిపించు నేరమునకు అంత "పెద్ద" శిక్ష ఏమిటి? దేవుడు తల్లిదండ్రుల యెడల అవిధేయతను, అగౌరవమును దేవుడు చిన్న నేరముగా పరిగణించడు! ధృడమైన కుటుంబాలలో తల్లిదండ్రుల గౌరవము అనేది అవసరం, ఆ ధృడమైన కుటుంబములు నిలకడయైన దైవికమైన కుటుంబాలను అవసరం, గనుక తల్లిదండ్రులను గౌరవించుమని చెప్పిన ఆజ్ఞను ఉల్లంఘించుటకు సరియైనది.

తన తండ్రిని తన తల్లిని దూషించినందుకు మరణించ శిక్ష విధించబడిన వ్యక్తిని గూర్చి దేవుడు ఇలా చెప్పాడు, **తన శిక్షకు తానే కారకుడు.** ("వారి రక్తము వారి తలలమీద ఉంటుంది" అని NIVలో చెప్పబడింది.) ఇదే విధమైన వాక్యములు 20:11, 12, 13, 16 మరియు 27లో కనిపిస్తుంది. John E. Hartley ఇలా చెప్పారు, "నేరస్థులు మరణమునకు అర్హులు మరియు శిక్షను అమలుచేసేవారు దోషి రక్తమును చిందించామన్న" విషయమును బట్టి స్వతంత్రులుగా (దోషులుగా కాకుండా) ఉంటారు.[8]

**వచనము 10.** *వ్యభిచరించుట* (18:20 చూడండి). మరణశిక్షను విధించు తదుపరి పాపము వ్యభిచారం. ఈ సందర్భములో **పరుని భార్యతో వ్యభిచరించిన వానిని** గూర్చి చెప్పబడింది. నొక్కి చెప్పడం కొరకు ఇక్కడ ఆలోచన పునరావృతం చేయబడుతూ ఇలా చెప్పబడింది, **పొరుగువాని భార్యతో**. పాపము చేసి దోషిగా ఉన్నవాడెవడైన సరే వ్యభిచారము చేసిన స్త్రీతో పాటు **మరణశిక్ష** పొందాలి.

తల్లిదండ్రులను గౌరవించుమనిన ఆజ్ఞ నియమించడానికి గల కారణం కుటుంబ వ్యవస్థను కాపాడడానికి; వ్యభిచరించకూడదు అనిన ఆజ్ఞ నియమించుటకు గల కారణము కుటుంబము యొక్క పవిత్రతను మరియు ఐక్యతను కాపాడడం కొరకు. ఈ సందర్భములో మరియు క్రింది చెప్పబడే రెండు సందర్భాల్లో, పాప కార్యములో పాలుపొందిన ఇద్దరికి కూడా మరణశిక్ష విధించబడాలి.[9]

**వచనములు 11, 12.** *సవతితల్లితో లేదా కోడలితో లైంగిక సంబంధము* (18:8, 15 చూడండి). కేవలము వ్యభిచారము మాత్రమే మరణదండన అర్హమైన పాపము కాదుగాని ఇతర లైంగిక సంబంధములు కూడా - ప్రత్యేకముగా ఒకడు **తన తండ్రి భార్యతో** (సవతి తల్లి) **లేదా తన కోడలితో** లైంగిక సంబంధము కలిగియున్న వాడు చేసిన పాపము. (అతడు "తన తండ్రి భార్యతో" లైంగిక సంబంధము కలిగియుంటే, అది అతని తండ్రికి అవమానము కలిగించినట్లే, ఎందుకంటే వారు ఏకశరీరులు కాబట్టి.)

ఇతర వెర్షన్లలో, **వారు వరుసలు తప్పిరి** అను మాటలు "వారు వక్రమార్గము పట్టారు" (NRSV) మరియు "వారు చేసినది చెడు కార్యము" (NIV) అని అనువదించబడింది.[10] "వరుస తప్పిరి" (תֶּבֶל, *తెబెల్*) అనుదానికి హెబ్రీ పదము

“ఆందోళన” లేదా “ప్రకృతిని ఉల్లంఘించుట” అని నిర్వచించబడింది.[11] Nathaniel Micklem ఇలా చెప్పారు, “‘వారు అసాధారణమైన కార్యమును చేసిరి’ అనేది వాక్యభాగము యొక్క సరైన అనువాదము.”[12]

**వచనము 13.** *స్వలింగసంపర్కము* (18:22 చూడండి). అధ్యాయము 18లో స్వలింగసంపర్కము యొక్క ఆచారము ఖండించబడింది; ఇక్కడ ఈ కార్యమునకు శిక్షను గూర్చి ప్రత్యేకముగా చెప్పబడింది. లైంగిక సంబంధమును కలిగియున్న ఇద్దరికి మరణ శిక్ష విధించబడాలకి, ఎందుకనగా వారు **హేయక్రియను** (תּוֹעֵבָה, *తోయిబహ్*), “హేయమైనదానిని” (NRSV; ESV) చేసారు. స్వలింగసంపర్కము పాపముగా మాత్రమే పరిగణించబడలేదు గాని, అది మరణదండనకు అర్హమైన పాపముగా కూడా పరిగణించబడింది.

**వచనము 14.** *స్త్రీతో మరియు ఆమె తల్లితో లైంగిక సంబంధము* (18:17 చూడండి). తీవ్రమైన శిక్షను కలిగియున్న మరొక కార్యమేదనగా **ఒకడు స్త్రీని ఆమె తల్లిని** పెండ్లిచేసుకోవడం. హెబ్రీ వాక్యభాగములో, **పెండ్లి** అను పదము (לָקַח, *లఖాక్*) నుండి వస్తుంది, అక్షరార్థంగా “తీసుకోవడం” అని అర్థం. అందువలన, వాక్యభాగము కేవలము ఇద్దరు స్త్రీలను వివాహము చేసుకొనుటను గూర్చి మాత్రమే చెప్పుటలేదు గాని ఇద్దరితో లైంగిక సంబంధమును కలిగియుండుటను సూచిస్తుంది.

ఈ పాపమునకు శిక్ష ఏదనగా అనైతిక సంబంధములో పాల్గొనిన ముగ్గురు మరణశిక్షకు పాత్రులు వారిని **అగ్నితో కాల్చవలెను**. బహుశ, దోషులైన ముగ్గురు రాళ్లతో కొట్టి చంపబడిన పిమ్మట వారి శవములను కాల్చివేయుటను సూచిస్తుంది. ఈ నేరస్థులను చంపుటకు నియమించబడిన కారణమేదనగా దేవుని ప్రజల మధ్య **దుష్కామప్రవర్తన** లేదా దుష్టత్వమనేది ఉండదని నిర్ధారించుట.

**వచనములు 15, 16.** *పశుప్రాయత* (18:23 చూడండి). అధ్యాయము 18లో చర్చించబడిన మరొక పాపమైన పశుప్రాయతను గూర్చిన శిక్షను దేవుడు ఇచ్చాడు. **ఒకడు జంతుశయనము చేసినయెడల** (అతడు దానితో లైంగిక సంబంధము కలిగియుంటే) లేదా **స్త్రీ జంతువును పొందునట్లు దాని సమీపించినయెడల** (అక్షరార్థంగా “శయనిస్తే”), పురుషుడైన లేదా స్త్రీయైన సరే **మరణశిక్ష విధించవలెను.** అలాగే జంతువుకు కూడా **మరణ విదే.**

ఈ నేరములకు మరణదండన ప్రకటించబడింది గాని పద్ధతిని కూడా స్పష్టత లేదు. ఈ సందర్భాల్లో, మరణదండన అనేది రాళ్లతో కొట్టుట ద్వారా కొనసాగించబడింది (20:2 చూడండి), మరియు తదుపరి శవాలను కాల్చవలెను (యెహో. 7:15, 25 చూడండి).[13]

## ఇతర శిక్షలకు పిలుపునిచ్చు నేరములు (20:17-21)

**[17]ఒకడు తన సహోదరిని, అనగా తన తండ్రి కుమార్తెనేగాని తన తల్లి కుమార్తెనేగాని చేర్చుకొని ఆమె దిసమొలను వాడును వాని దిసమొలను ఆమెయు చూచినయెడల అది దురనురాగము. వారికిని తమ జనులయెదుట మరణశిక్ష విధింపవలెను. వాడు తన సహోదరిని మానా చ్ఛాదనమును తీసెను; తన దోష శిక్షను తాను భరించును.**

**[18]కడగానున్న స్త్రీతో శయనించి ఆమె మానాచ్ఛాదన మును తీసినవాడు ఆమె రక్తధారాచ్ఛాదనమును తీసెను; ఆమె తన రక్త ధారాచ్ఛాదనమును తీసివేసెను; వారి ప్రజలలోనుండి వారిద్దరిని కొట్టివేయవలెను. [19]నీ తల్లి సహోదరి మానాచ్ఛాదనమునేగాని నీ తండ్రి సహోదరి మానాచ్ఛాదన మునేగాని తీయకూడదు; తీసినవాడు తన రక్తసంబంధియొక్క మానాచ్ఛాదనమును తీసెను; వారు తమ దోషశిక్షను భరించెదరు. [20]పినతల్లితోనేగాని పెత్తల్లితోనేగాని శయనించినవాడు తన తలిదండ్రుల సహోదరుల మానాచ్ఛాదనమును తీసెను, వారు తమ పాపశిక్షను భరించెదరు; సంతానహీనులై మరణమగుదురు. [21]ఒకడు తన సహోదరుని భార్యను చేర్చుకొనినయెడల అది హేయము. వాడు తన సహోదరుని మానాచ్ఛాదనమును తీసెను; వారు సంతానహీనులైయుందురు.**

నేరములన్నిటికి మరణ శిక్ష విధించబడదు. శిక్షను పొందుకొనవలసిన పాపములేవో దేవుడు వివరించాడు, గాని అవి మరణ శిక్ష పొందుకోనేవి కావు. ఈ నేరములకు పర్యవాసములకు సంబంధించి విధులు ఇలా చెప్తున్నాయి, "ఇది హేయమైనది," "వారు కొట్టివేయబడుదురు," మరియు "ఆయన అతని దోషమును భరించెను" (20:17); "వారిద్దరూ కొట్టివేయబడుదురు" (20:18); "వారు తమ దోష శిక్షను భరించుదురు" (20:19); "వారు తమ పాప శిక్షను భరించుదురు" మరియు "సంతానహీనులై మరణమగుదురు" (20:20) మరియు "వారు సంతానహీనులైయుందురు" (20:21). మరణదండన లేని నేరములు సిగ్గు దగ్గరనుండి బహిష్కరణ వరకు ఉన్నట్లు కనిపిస్తుంది. కొన్ని సందర్భాల్లో, తరచు భరిస్తున్న దోషమును బట్టి ఒక పాపి బహిరంగంగా అగౌరపరచబడతాడు లేదా సిగ్గుపరచబడతాడు; మరికొన్ని సందర్భాల్లో, అతడు "సంతానహీనుడిగా" లేదా "వారాసులు లేకుండా" మిగిలిపోతాడు. "కొట్టివేయబడుట" అనగా ఇశ్రాయేలు సమాజము నుండి బహిష్కరించబడుట లేదా దేవుని నుండి వచ్చి శిక్షకు లోనగుట.

**వచనము 17.** *సహోదరితో లేదా సగము సహోదరితో లైంగిక సంబంధము* (18:9 చూడండి). ఈ శీర్షికలో చెప్పబడిన మొదటి పాపము లేదా నేరము ఏదనగా పురుషుడు తన సహోదరితో **(తండ్రి కుమార్తె)** లేదా అతని సగము సహోదరితో **(తల్లి కుమార్తె)** లైంగిక సంబంధం కలిగియుండడం. అలా చేసిన పురుషుడు **ఆమె దిసమొలను** మరియు స్త్రీ **వాని దిసమొలను** చూచును. వారు చేసిన నేరము వలన ఇద్దరికీ మరణశిక్ష విధించకూడదు. అయితే, వారు చేసినది **దురనురాగము.** వారిద్దరూ **కొట్టివేయబడాలి**; మరియు బహుశా పురుషుడు పాపమునకు ప్రథమంగా బాధ్యుడైనట్లితే, అతడు **తన దోషమును** భరించాలి.

ఈ వచనములో, "దురనురాగము" అను పదము హెబ్రీ పదమైన חֶסֶד (చెసేద్), నుండి అనువదించబడింది, సాధారణంగా దీని యొక్క అర్థము "నిబంధన యెడల నిజాయితీ" కాని ఇక్కడ వేరే అర్థముతో ఉపయోగించబడింది. Stephen K. Sherwood ఇలా చెప్పారు,

> "ప్రేమగల భక్తిని"గా అర్థమునిచ్చు సాధారణమైన మరియు వేదాంతపరంగా ముఖ్యమైన హోమోనిం పదమును [రచయిత] ఎన్నుకొన్నాడు. కాని ఇక్కడ

ఉపయోగించబడిన హోమోనిం (మరియు బైబిల్లో ఇంకొక్కసారి సామెతలు 14:34లో ఉండు) అనగా "అగౌరవం." నిషేధించబడిన కార్యము ఏదనగా *hesed* యొక్క ప్రతివాదము లేదా *hesed*ను[14] గూర్చిన వాదనను అనర్హులుగా చేస్తుంది.

**వచనము 18.** *కడగాఉన్న స్త్రీతో లైంగిక సంబంధము* (18:19 చూడండి). నిషేధించబడిన తరువాత లైంగిక కార్యమేదనగా **కడగానున్న స్త్రీతో** లైంగిక సంబంధము, 18:19లో కూడా నిషేధించబడిన కార్యము. శిక్ష ఏదనగా సంబంధం కలిగియున్న ఇద్దరు కూడా **కొట్టివేయబడుదురు.** ఈ శిక్షను R. K. Harrison దేవునిచేత కొట్టివేయబడినవారిగా అర్థం చేసుకొన్నాడు.[15] బహుశా, తెలిసే నియమమును ఉల్లంఘించుట వలన శిక్ష విధించబడింది. లైంగిక సంబంధము కలిగియున్న సమయములో స్త్రీ కడగాయైతే, దేవుడు ఇద్దరిని "కొట్టివేసేవాడు" అని చెప్పలేము.

**వచనములు 19, 20.** *పినతల్లితో లైంగిక సంబంధము* (18:12-14 చూడండి). పినతల్లితో లైంగిక సంబంధము కలిగియున్న **పురుషుడు** పొందుకొను శిక్షను గూర్చి దేవుడు మాట్లాడాడు. ఆమె **తల్లి సహోదరియైన** లేదా అతని **తండ్రి సహోదరియైన**, ఆమె **రక్తసంబంధి**[16] గనుక ఆయనకు భార్యగా అంగీకరించబడకూడదు. అతడు **పినతల్లితో** శయనించినయెడల, అతడు **తన పినతండ్రి మనాచ్ఛాదనము తీసినట్లే.** రెండు సందర్భాల్లో, పాప కార్యమును తలపెట్టిన ఇద్దరు కూడా **తమ దోష శిక్షను భరించుదురు**; మరియు తరువాత సందర్భములో, నేరమును చేసిన దంపతులు **సంతానహీనులై మరణమగుదురని** దేవుడు ప్రత్యేకముగా చెప్పాడు. సంతానహీనం అనే భయము వివాహేతర విషయములో కొంత అవగహన ఇస్తుంది, కాబట్టి పురుషుడు తన పినతండ్రి భార్యను వివాహము చేసుకొనుట ద్వారా తప్పు చేస్తున్న పరిస్థితిని గూర్చి ధర్మశాస్త్రము చెప్పుచున్నట్లు ఊహించబడింది.

**వచనము 21.** *వదినతో లైంగిక సంబంధము* (18:16 చూడండి). ఈ శీర్షికలో నిషేధించబడిన చివరి కార్యమేదనగా **పురుషుడు సహోదరుని భార్యతో** (వదిన) శయనించడం. మరలా, నిషేధించబడిన వివాహ సంబంధమును పరిగణలోకి తీసుకొన్నట్లు కనిపిస్తుంది. ఒకరి వదినను భార్యగా తీసుకొనుట అనే కార్యమే **హేయముగా** (అపవిత్రమైన కార్యము) కనిపిస్తుంది. పినతండ్రి భార్యను తీసుకొనుటను గూర్చిన శిక్షవలె, ఈ కార్యమును గూర్చిన శిక్ష కూడ తీవ్రమైన విషయము: **వారు సంతానహీనులైయుందురు.** బహుశా, 20:20లోని వాక్యమువలె, ఈ వాక్యము అర్థమేదనగా వారు వివాహము చేసుకోవచ్చు కాని వారు సంతానహీనులౌదురు.[17]

అధ్యాయము 18లో చర్చించబడిన లైంగిక కార్యములే చర్చించబడ్డాయి, కాని కొన్ని మాత్రం కాదు. శిక్షను గూర్చి ప్రత్యేకముగా చెప్పబడని పాపముల విషయమై ఇశ్రాయేలీయులు ఏమి చేయాలి? బహుశా, ఈ అధ్యాయములో చెప్పబడిన విషయాలు ప్రతినిధిగా ఉద్దేశించబడ్డాయి. ఒకడు లైంగిక సంబంధమైన పాపమును చేస్తే, అతని పాపము ఒక స్పష్టమైన శిక్షను సూచించిన దానికి ఎంత దగ్గరగా ఉందో దానిని బట్టి నిర్ణయించబడుతుంది.

## దేవుని నియమాలను పాటించాలను బోధన (20:22-27)

**[22]కాబట్టి మీరు నివసించునట్లు నేను ఏ దేశమునకు మిమ్మును తీసికొని పోవుచున్నానో ఆ దేశము మిమ్మును కక్కివేయకుండునట్లు మీరు నా కట్టడలన్నిటిని నా విధులన్నిటిని అనుసరించి నడుచుకొనవలెను. [23]నేను మీ యెదుటనుండి వెళ్లగొట్టుచున్న జనముల ఆచారములను బట్టి నడుచుకొనకూడదు. వారు అట్టి క్రియలన్నియు చేసిరి గనుక నేను వారియందు అసహ్య పడితిని. [24]నేను మీతో చెప్పినమాట యిదేమీరు వారి భూమిని స్వాస్థ్యముగా పొందుదురు; అది, అనగా పాలు తేనెలు ప్రవహించు ఆ దేశము, మీకు స్వాస్థ్యముగా ఉండునట్లు దాని మీకిచ్చెదను. జనములలోనుండి మిమ్మును వేరుపరచిన మీ దేవుడనైన యెహోవాను నేనే. [25]కావున మీరు పవిత్ర జంతువులకును అపవిత్ర జంతువులకును పవిత్ర పక్షులకును అపవిత్ర పక్షులకును విభజన చేయవలెను. అపవిత్రమైనదని నేను మీకు వేరుచేసిన యే జంతువువల ననేగాని, యే పక్షివలననేగాని, నేల మీద ప్రాకు దేనివల ననేగాని మిమ్మును మీరు అపవిత్రపరచుకొనకూడదు. [26]మీరు నాకు పరిశుద్ధులై యుండవలెను. యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నావారై యుండునట్లు అన్య జనులలోనుండి మిమ్మును వేరుపరచితిని. [27]పురుషునియందేమి స్త్రీయందేమి కర్ణపిశాచియైనను సోదెయైనను ఉండినయెడల వారికి మరణ శిక్ష విధింప వలెను, వారిని రాళ్లతో కొట్టవలెను. తమ శిక్షకు తామే కారకులు.**

అధ్యాయము మరియు దేవుని నియమములను గూర్చిన ఈ విభాగము, దేవుడు ఇశ్రాయేలీయుల కిచ్చిన ఆజ్ఞలన్నిటిని పాటించాలని హెచ్చరిస్తూ ముగుస్తుంది. ఇశ్రాయేలీయులు ఆ నియమాలను పాటించడానికి గల కారణమును కూడా ఇది పునరుద్ఘాటిస్తుంది - అదేదనగా, దేవుడ్ని పరిశుద్ధ జనాంగముగా ఈ ప్రజలు తమ పాత్రను నెరవేర్చుతారు.

అధ్యాయములు 18 నుండి 20 వరకు కూడా ఇశ్రాయేలీయులకు మోషే ద్వారా సందేశమును దేవుడు ప్రకటిస్తున్నట్లుగా ప్రారంభమౌతాయి (18:1, 2; 19:1, 2; 20:1, 2). తరువాత అధ్యాయములో, దేవుడు “యాజకులకు” మోషే ద్వారా సందేశమును అందించెను (21:1). తరువాత అధ్యాయములన్నిటిలో కూడ యాజకులను గూర్చి చెప్పబడిన నియమాలనే కలిగియున్నాయి. గనుక, అధ్యాయము 20లోని చివరి భాగము కేవలం ఆ అధ్యాయమునకు ముగింపుగా మాత్రమే అర్థం చేసుకోకూడదు గాని రాజ్యము యొక్క ధార్మిక, నైతిక జీవితమును ప్రభావితం చేసే నియమాలు కలిగిన మూడు అధ్యాయములకు ముగింపుగా అర్థం చేసుకోవాలి. వచనములు 22 నుండి 26 వరకు ఒక సారంశముగా, ముగింపుగా, దేవుడు తన ప్రజలకు బోధించిన సందేశమునకు నివేదనగా ఉంటుంది. ఈ వచనములు ఇశ్రాయేలీయులకు పరిశుద్ధతయే లక్ష్యముగా చూపిస్తుంది. లక్ష్యమును చేరుకోడానికి చేపట్టవలసిన మూడు బాధ్యతలను ఇవి గుర్తిస్తాయి.

**వచనము 22.** రాజ్యము యొక్క బాధ్యత, మొదటగా, దేవుడు వారికిచ్చిన విధులను **అనుసరించడం.** ఆ విధులను వారు ఉల్లంఘిస్తే, వారు **నివసించునట్లు**[18]

దేవుడు వారిని ఏ **దేశమునకు తీసికొని పోవుచున్నాడో** అది వారిని **కక్కివేస్తుంది**; అది వారికి తిరస్కరిస్తుంది. వారు ఏ విధముగానైతే ఇతర రాజ్యములను ఆ దేశము నుండి బలవంతం చేయబోచున్నారో అదే విధముగా ఆ దేశము నుండి వారు కూడా బలవంతం చేయబడతారు.

**వచనములు 23, 24.** ఇశ్రాయేలీయుల యొక్క రెండవ బాధ్యత మొదటిదాని ద్వారా ఉద్దేశితమైనది. దేవుడు వారి యెదుటనుండి **వెళ్లగొట్టుచున్న** జనముల **ఆచారములనుబట్టి నడుచుకొనకూడదను** (అక్షరార్థంగా "విధులను అనుసరించడం") నిశ్చయతను కలిగియుండాలి. దేవుడు **అసహ్యపడు** కనానీయుల హేయకరమైన కార్యములను ఇశ్రాయేలీయులు చేయకూడదు.

వారు పొందుకొనే **భూమి** మంచి భూమి, ఫలభరితమైనది, **పాలు తేనెలు ప్రవహించు దేశము.** అనగా ఇశ్రాయేలీయుల కృతజ్ఞత వారిని విధేయతకు నడిపించేదిగా ఉండాలి. వారు నివసించు మంచి భూమిలో వారి భవిష్యత్తు ఉంటుంది. వారు అక్కడ నివసించుచున్న ప్రజల యొక్క ఆచారములను అనుసరిస్తే, ఆ మంచితనమును వారు పొందుకోరు మరియు దేశము నుండి పంపివేయబడతారు.

**వచనము 25.** ఇశ్రాయేలీయులపై ఉంచబడిన మూడవ బాధ్యత ఏదనగా **పవిత్రమైన వాటికి . . . మరియు అపవిత్రమైనవాటికి విభజన చేయడం.** తమను తాము అపవిత్రపరచుకొనకుండా ప్రజలు చాల జాగ్రత్తగా ఉండాలి, మరియు అపవిత్రమైన జీవించువాటిని వారు అంగీకరించుట వలన **అపవిత్రమగుదురు.** స్పష్టముగా ఈ ఆజ్ఞ మునుపు పుస్తకములో ఇవ్వబడిన నియమాలకు సంబంధించినది; ధార్మికంగా మరియు నైతికంగా ఇశ్రాయేలీయులు ప్రత్యేకముగా ఉండడం దేవుడు ఆశపడుచున్నాదని ఇది సూచిస్తుంది. "పవిత్రమైనవాటికి మరియు అపవిత్రమైనవాటిని" విభజించుమను మాటలు ఇశ్రాయేలీయులు ఎలా ఉండడానికి దేవుడు పిలచెననుదానికి రూపకాలంకరముగా ఉంది: ప్రత్యేకించబడినవారు, పాపభరితమైన ఆచారముల ద్వారా "అపవిత్రమైన" ప్రజలు ఉన్నటువంటి ప్రపంచములో "పవిత్రమైన" ప్రజలు.

**వచనము 26.** ఇశ్రాయేలీయులు ఈ బాధ్యతలను నెరవేర్చినట్లైతే, దేవుడు రాజ్యము యెడల కలిగియున్న ప్రణాళికను వారు నెరవేర్చినట్లే. ఆయన వారిని **పరిశుద్ధులుగా** ఉండుటను ఎన్నుకొన్నాడు, **అన్యజనులలో** నుండి వేరుపరచాడు. దేవుని యెడల వారి సంబంధమును విషయములో, వారు ఆరాధించు విషయములో, మరియు వారి జీవనవిధానములో ప్రత్యేకముగా ఉండాలి. లేవీయకాండము మునుపు అధ్యాయములలో ఉన్నటువంటి ఆదేశములలో పరిశుద్ధతయే లక్ష్యముగా ఉంది.

**వచనము 27.** హెచ్చరికగా పనిచేయు ఆజ్ఞతో ఈ అధ్యాయము ముగుస్తుంది. "కర్ణపిశాచులను" లేదా "సోదెగాండ్రను" సంప్రదించు వారు "కొట్టివేయబడతారని" దేవుడు చెప్పాడు (20:6). ఇక్కడ, ఇశ్రాయేలీయులు తప్పుడు మతాధికారులను సంప్రదించకూడదని చెప్పబడిన ఆజ్ఞను గూర్చిన శిక్ష ఇవ్వబడింది. **పురుషునియందేమి స్త్రీయందేమి కర్ణపిశాచియైనను సోదెయైనను ఉండినయెడల వారికి మరణ శిక్ష విధింప వలెను అని** ఆయన చెప్పారు. అబద్ధ ప్రవక్తలకు మరణ శిక్ష విధించాలని చెప్పు ద్వితీయోపదేశకాండము 13:5కు సంబంధితముగా ఉంది.

వచనము 27 స్థానమునకు[19] వెలుపల ఉంది కాని అధ్యాయము యొక్క ప్రాథమిక అంశముతో ముగుస్తున్నట్లు కనిపిస్తుంది. ఉద్దేశపూర్వకంగా మరియు సాహసోపేతంగా దేవునిపై తిరుగుబాటు చేసి, నియమములను ఉల్లంఘించారు మరియు వారి శిక్ష మరణదండన.

## అన్వయము

### నేరము మరియు శిక్ష (అధ్యా. 20)

*నేరము మరియు శిక్ష* అనునది రష్యాకు చెందిన Fyodor Dostoyevsky రచయితచే వ్రాయబడిన ప్రసిద్ధిగాంచిన నవల మరియు అది 1866లో ప్రచురించబడింది. అవే మాటలు లేవీయకాండము 21లో ప్రధాన అంశమును ప్రతిబింబిస్తుంది - మరియు, ఆ బైబిల్ అంతటిలో అదే విషయమును కొరకు ప్రతిబింబిస్తుంది. అధ్యాయము (వాక్యభాగములోని విస్తృతమైన నేపథ్యము) అంశముపై ఏమి బోధిస్తుంది?

*మొదట, నేరము శిక్షకు దారితీస్తుంది.* లేవీయకాండము 18 మరియు 19లో ఇశ్రాయేలీయులు ఏమి చేయాలి మరియు ఏమి చేయకూడదు అను విషయాలను చెప్తుంది. అధ్యాయము 20 మాత్రం ఆ నియమాలను ఉల్లంఘించిన వారికి ఏమి జరుగుతుందో చెప్తుంది: వారు శిక్షించబడతారు.

దేవుడు ఆయనకు వ్యతిరేకముగా పాపము చేసిన వారిని శిక్షించుచున్నాడు గనుక బైబిల్ అంతటిలో కూడా ఇది వాస్తవం. ఉదాహరణకు, ఆదాము మరియు హవ్వ పాపము చేసి తోట నుండి పంపివేయబడ్డారు. నోవాహు కాలములో ప్రపంచము చెడ్డగా మారిపోయింది, మరియు తరువాత దేవుడు దానిపై నాశనమును రప్పించాడు. ఇశ్రాయేలీయులు తరచు దేవునిని దిక్కరించారు మరియు చెరలోని రాజ్యమును ఆయన అప్పగించాడు. ఈ ఉదాహరణలు మనకు యేసుని బోధిస్తున్నాయంటే దేవునికి వ్యతిరేకముగా పాపము చేసినవారు శిక్షించబడుదురు. బైబిల్ చెప్తుంది, "మీ పాపము మిమ్మును పట్టుకొనును" (సంఖ్యా. 32:23), మరియు మనుష్యుడు ఏమివిత్తునో ఆ పంటనే కోయును (గలతీ. 6:7).

*రెండవదిగా, నేరమునకు తగినట్లుగా ఉండాలి శిక్ష.* నేరము యొక్క తీవ్రతను బట్టి శిక్ష ఉంటుందని లేవీయకాండము 20 చెప్తుంది. కొన్ని పాపములు మరణదండన కలిగిన నేరములు. వారికి మరణదండన విధించాలి; మరియు అలాంటి నేరమునకు తగిన శిక్షను జరిగించే సమయములో ఆటంకపరచబడకూడదు. అయితే, ఈ అధ్యాయములో చెప్పబడిన ప్రతి పాపము మరణదండన పొందదగినది కాదు; కొన్నిపాపములు తక్కువ శిక్షార్హమైనవి అది వాక్యభాగములో చెప్పబడింది. లేవీయకాండములోని మరొక వాక్యభాగము, నేరమునకు తగినట్లుగా శిక్ష ఉండాలని చెప్తుంది. "ఒకడు తన పొరుగు వానికి కళంకము కలుగజేసినయెడల వాడు చేసినట్లు వానికి చేయవలెను. విరుగగొట్టబడిన దాని విషయములో విరుగగొట్టబడుటయే శిక్ష. కంటికి కన్ను పంటికి పల్లు, చెల్లవలెను. వాడు ఒకనికి కళంకము కలుగజేసి నందున

వానికి కళంకము కలుగజేయవలెను" (24:19, 20).

దేవునిపై తిరుగుబాటు చేయువానికి సరైన శిక్షకు గూర్చి క్రొత్త నిబంధన గ్రంథము యేమని చెప్తుంది? ఇది ఆత్మీయ మరణము మరియు నిత్యము నరకమే. ఇది వ్యభిచారునికి, అబద్ధికునికి, మరియు పాపులందరికి ఇది వాస్తవం. బైబిల్ సాధారణమైన సత్యము చెప్తుంది, "పాపము వలన వచ్చు జీతము మరణము" (రోమా. 6:23). మరో మాటల్లో, హంతకుడు ఆత్మీయంగా చచ్చిపోతాడు; అతడు దేవుని నుండి వేరుచేయబడతాడు. "మరొక వ్యక్తితో అబద్ధమాడువాడికి సరైన శిక్ష ఆత్మీయ మరణం అనేది ఎంతవరకు సమంజసం?" అని ఆశ్చర్యపడవచ్చు. సమాధానమేదనగా అందరూ పాపము చేస్తారు - అది చిన్నదైనా లేదా పెద్దదైనా - పరిశుద్ధ దేవునికి వ్యతిరేకమైన పాపమే గనుక దాని ఫలితము మరణము.[20]

*మూడవదిగా, నేరమునకు శిక్ష అనివార్యమైనది కాదు.* లేవీయకాండము 20 ఒకసారి నేరము చేసిన తరువాత దేవుని ప్రజలు క్షమించబడతారని చెప్పబడలేదు. అయితే, పాత నిబంధన గ్రంథము ఈ అంశమును గూర్చి వేరే చోట ప్రస్తావిస్తుంది. దేవుడు తన ప్రజల పాపములను క్షమిస్తాడు మరియు క్షమించగలడు తద్వారా ఆయన చేత వారు శిక్షించబడరు. ఉదాహరణకు, రాజైన దావీదు రెండు మరణదండన అర్హమైన నేరములను చేసాడు, కాని దేవుడు ఆయన చంపబడడానికి పిలువలేదు. (దావీదు తన పాపములవలన తీవ్రమైన ఫలమును అనుభవించెను). అంతేకాక, ఇశ్రాయేలీయులు అనేక పర్యాయములు "మరణదండనకు అర్హులైరి," కాని దేవుడు వారిని క్షమించాడు అనగా వారిని నాశనం చేయలేదు. వారు పొందదగిన శిక్షను వారు పొందలేదు.

ప్రజలు ఎల్లప్పుడు తమ శిక్షను పొందుకోలేదనుటకు ఉత్తమమైన ఉదాహరణ క్రొత్త నిబంధన గ్రంథము నుండి వస్తుంది. యేసు వాక్యమైయుండి మనకు మరియు శిక్షకు మధ్య మధ్యవర్తిగా శరీరధారిగా వచ్చాడు. ఆయన రాకవలన మరియు సిలువపై ఆయన మరణము వలన, మనము మరణము పొందవలసిన అవసరత లేదు.

*ముగింపు.* మనం ఇలా చేసిన యెడల పాపములన్నిటి కొరకు మనము పొందదగిన శిక్ష నుండి మనము తప్పించుకోగలము . . .

మనము యేసును మరియు రక్షించగలడనిన ఆయన సామర్థ్యమును విశ్వసించినయెడల (యోహాను 8:24);
మన పాపమును గుర్తించి, దేవుని ఉగ్రతకు పాత్రులమని గుర్తించి;
మారుమనస్సుపొంది, వాటినుండి వెనుదిరిగిన యెడల (లూకా 13:3);
యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనినయెడల (మత్తయి 10:32, 33);
క్రీస్తు ఆజ్ఞకు ప్రతిస్పందనగా బాప్తిస్మము ద్వారా రక్షించబడుటకు దేవునికి విజ్ఞప్తి చేసిన యెడల (మత్తయి 28:18-20; అపొ. 2:38).

మనము ఈ హెచ్చరికలను అనుసరిస్తే, క్రీస్తు రక్తము ద్వారా దేవుని కృప చేత మనము రక్షించబడతాము, మరియు దేవుడైన యెహోవాకు వ్యతిరేకముగా చేసిన పాపములకు పొందవలసిన శిక్షను మనము పొందనవసరం లేదు.

సూచనలు

[1]James Burton Coffman అధ్యాయము 20పై ఆయన వ్యాఖ్యానములను ఈ మాటలతో ఆరంభించెను: "అధ్యాయము 18లో వివరించబడిన విషయములనే ఈ అధ్యాయము కూడా వివరిస్తుంది, కాని ఈ వ్యత్యాసముతో, 'పాపములుగా' అర్థం చేసుకొనబడిన విషయాలు ఇక్కడ అత్యంత శిక్షకు పాత్రులైన 'నేరములుగా' పరిగణించబడుతున్నాయి" (James Burton Coffman, *Commentary on Leviticus and Numbers* [Abilene, Tex.: A.C.U. Press, 1987], 181). [2]ఒక వ్యాఖ్యానకర్త ఈ విధముగా చెప్పెను: యెహోవాతో చేసిన నిబంధన మీద ఇశ్రాయేలు సమాజము స్థాపించబడినది గనుక ఆ నిబంధన బంధమునకు ఆటంకము కలిగితే అది నేరములన్నిటిలో ఉన్నతమైనదిగా ఉంటుంది, దేశములోని అత్యున్నతమైన అధికారి నామములో అనగా దేవుని నామమునలో శిక్షకు లోనగునది (Christopher J. H. Wright, "Leviticus," in *New Bible Commentary: 21st Century Edition*, ed. D. A. Carson, R. T. France, J. A. Motyer, and G. J. Wenham [Downers Grove, Ill.: InterVarsity Press, 1994], 149). [3]ఈ హెబ్రీ పదమునకు (మోలెకు) ముందే ధాతువు కనిపిస్తుంది గనుక, ఇది సరైన నామము కంటే ఒక వివరణగా పరిగణించబడుతుందని కొంతమంది యొక్క ఆలోచన. హెబ్రీ పదమైన "రాజు"కు" (מֶלֶךְ, *మెలెక్*) ఉన్నటువంటి హల్లులే దీనికి కూడ ఉన్నవి గనుక "పాలించువాడని" అర్థం వస్తుంది. [4]Clyde M. Woods ఇలా వ్రాసారు, "కనానీయుల యొక్క దిగజారిన ఆచారములలో ఇశ్రాయేలీయులు తరువాత అనుకరించిన ఆచారము 'పిల్లలను బలిఅర్పించడం' (కీర్తనలు 106:38, యిర్మీ. 7:31, 32:35 మరియు ఇతర వాక్యభాగములు దీనికి అనుసంధానం చేయబడినవి). మోలెకు నొద్దకు నిప్పు గుండా తన పిల్లలను నడిపించడముగా లేదా మోలెకుకు పిల్లలను అర్పించుటను గూర్చి వివరించబడిన అర్పణ ఇది (18:21; KJV)" (Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 [Shreveport, La.: Lambert Book House, 1974], 50). [5]R. K. Harrisonకి వేరే విధమైన ఆలోచన ఉన్నది, అదేదనగా వ్యక్తీకరణము బహుశా "దేశము తరపున పనిచేయుట కొరకైన శాసన మండలి నియమించబడినది" అని సూచిస్తుంది. ఇతరులు నమ్ముతారని చెప్పారు, అనగా "పురుషులైన భూస్వాములు" మరియు ఇతరులు అనుకొనేదేమనగా అది "సామాన్య ప్రజలను" సూచిస్తుంది. (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 204.) [6]అనగా వారు చూడడానికి మరియు గుర్తించడానికి, లేదా మోలెకుకు బలిని అర్పించిన వ్యక్తి చేత చేయబడిన పాపమును గూర్చి ఏదైనా చేయడానికి వారు తిరస్కరించుచున్నారు. [7]"కర్ణపిశాచిగలవారివైపు" మరియు "సోది గాండ్ర"వైపు తిరుగుటకు బదులుగా ఇతర అనువాదములలో "అదే విధమైన పిశాచులు" మరియు "మంత్రగాండ్రు" (KJV); "కర్ణపిశాచిగలవారివైపు" మరియు "మంత్రగాండ్రవైపు" (NRSV); "కర్ణపిశాచిగలవారివైపు" మరియు "సోదె గాండ్ర"వైపు (NAB); "దయ్యములు" మరియు "సోదెగాండ్రు" (REB); మరియు "చచ్చినవారి ఆత్మలు" మరియు "మంత్రగాండ్రు" (NJB). Gordon J. Wenham, లేవీయకాండము 19:31పై వ్యాఖ్యానిస్తూ, ఈ విధముగా వ్రాసాడు, "కర్ణపిశాచులు" మరియు "సోదె గాండ్రు"కు వ్యతిరేకముగా ఇవ్వబడిన నిషేధాజ్ఞకు చనిపోయినవారి ఆత్మలతో సంబంధం ఉన్నట్లు ప్రకటించాడు. "కర్ణపిశాచులు . . . సాధారణముగా మంత్రములతో అనుసంధానమై యున్నవి (లేవీ. 20:6; ద్వితీ. 18:11; 1 సమూ. 28:3, etc.)" (Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979], 273). కర్ణపిశాచులను సంప్రదించిన వ్యక్తిని గూర్చి 1 సమూయేలు 28:7-25లో కనిపిస్తుంది, అక్కడ సౌలు ఏన్దోరులో "కర్ణపిశాచముగల" స్త్రీయొద్దకు వెళ్లెను అని చెప్పబడింది. [8]John E. Hartley, *Leviticus*, Word Biblical

Commentary, vol. 4 (Dallas: Word Books, 1992), 331. [9]యేసు నొద్దకు తీసుకొనిరాబడిన వ్యభిచారిణి కథలో (యోహాను 8:1-11), ఆమెను నిందించువారు వ్యభిచారము చేయుచుండగా పట్టబడిన ఇద్దరిలో ఒకరిని మాత్రమే తీసుకువచ్చుటలో వారు ధర్మశాస్త్రమును ఉల్లంఘించినవారిగా ఉన్నారు. [10]ఇతర అనువాదములు క్రింది ఇవ్వబడినవి: "వారి కార్యము ప్రకృతిని ఉల్లంఘించినట్లుగా ఉంది" (REB); "వారు అసహ్యకరమైన కార్యమును చేసారు" (NAB); మరియు "వారు ప్రకృతిని ఉల్లంఘించారు" (NJB).

[11]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1977), 111. [12]Nathaniel Micklem, "The Book of Leviticus," in *The Interpreter's Bible*, vol. 2, ed. George Arthur Buttrick (Nashville: Abingdon-Cokesbury Press, 1953), 102-3. [13]Clyde M. Woods and Justin M. Rogers, *Leviticus-Numbers*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2006), 128. బహుశా, పరిగణించబడిన సందర్భములలో మరణదండన అనేది ఒక ఉన్నతమైన శిక్షగా ఉంది. కొన్ని సందర్భములలో ప్రత్యేకమైన పరిస్థితులను బట్టి నేరస్తులకు తక్కువ శిక్షను ఇచ్చుట జరిగేది. [14]Stephen K. Sherwood, *Leviticus, Numbers, Deuteronomy*, Berit Olam: Studies in Hebrew Narrative & Poetry (Collegeville, Minn.: Liturgical Press, 2002), 78. హోమోనిం అనగా రెండు పదాలలో ఒకటిగా ఒకే విధముగా ఉచ్చరించబడి మరియు ఒకే అక్షరక్రమమును కలిగి వేర్వేరు అర్థములను కలిగియుంటుంది (అనగా "గులాబి" [rose], ఒకే పుష్పము, మరియు "లేచుట" [rose] "rise" యొక్క భూతకాలము). [15]Harrison, 206. [16]"రక్తసంబంధి" (שְׁאֵר, *షెయర్*) అక్షరార్థంగా "మాంసము." ఇక్కడ ఆలోచన ఏదనగా తన సొంత "మాంసము/శరీరము" కలిగిన వ్యక్తితో లైంగిక సంబంధము కలిగియుండరాదు. [17]Walter C. Kaiser, Jr., ఇలా వ్రాసారు, "[ఈ] వ్యక్తీకరణము" యిర్మి. 22:30లో అప్పటికె ఐదుగురు కుమారులను కలిగియున్న వ్యక్తికి ఉపయోగించబడుతుంది. ఆ రాజుగారి ఐదుగురు కుమారులు నపుంసకులు గనుక (యెషయా 39:7), దావీదు స్వాస్థ్యమును వారు పొందుకోలేదు అందువలన రాజుగారు "పుత్రహీనునిగా మరియు ఫలించనివాడిగా" ఉన్నాడు. ఈ వాక్యములో కూడా అదే అర్థము కలిగియున్నట్లు అనిపిస్తుంది" (Walter C. Kaiser, Jr., "The Book of Leviticus," in *The New Interpreter's Bible*, vol. 1, ed. Leander E. Keck [Nashville: Abingdon Press, 1994], 1142). [18]"నివసించు" అను పదము יָשַׁב (*యషాబ్*) నుండి వస్తుంది, అక్షరార్థంగా "నివసించు" అని అర్థం. [19]Roy Gane వ్యాఖ్యానకర్తలు ఈ వచనమును వివిధ రకములుగా వివరిస్తారని చెప్పారు. ఇది అధ్యాయమును విభజించు పరికరముగా ఉందని కొందరి అభిప్రాయం; ఇది తరువాత అధ్యాయమును కలిపే అధ్యాయముగా ఉందని మరికొందరి అభిప్రాయం; అధ్యాయమంతయు రాసిన తరువాత చివరికి ఇది చేర్చబడిందని ఇంకొందరి నమ్మకం. వచనములు 2 మరియు 27కు, వచనములు 6 మరియు 27కు, వచనములు 8 మరియు 22కు మధ్య ఉన్నటువంటి సారూప్యములను చూపుతూ, ఇది అధ్యాయమును విభజించడానికి చేయబడినదని Gane చెప్పాడు. (Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary [Grand Rapids, Mich.: Zondervan, 2004], 363.) [20]దేవుని దృష్టిలో పాపములన్ని ఒకటే అని కాదు దీని అర్థం (యోహాను 19:11 చూడండి). నరకములో శిక్ష అనేది స్థాయిలుగా ఉంటుందని క్రొత్త నిబంధన గ్రంథం సూచిస్తుంది (మత్తయి. 11:20-24; లూకా 12:41-48; 20:47; హెబ్రీ. 10:26-31).